ఈ లోకం (దునియా) పట్ల వైరాగ్యం వహించు, అల్లాహ్ నిన్ను ప్రేమిస్తాడు. ప్రజల వద్ద ఉన్న వాటి పట్ల వైరాగ్యం వహించు, ప్రజలు నిన్ను ప్రేమిస్తారు

అబుల్ అబ్బాస్ సహల్ బిన్ సఅద్ అస్-సాయిదీ రదియల్లాహు అన్హు నుండి ఉల్లేఖించబడినది, అతను ఇలా అన్నారు: "ఒక వ్యక్తి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చి, ఇలా అన్నాడు: 'ఓ అల్లాహ్ యొక్క ప్రవక్తా! నేను ఏ పని చేస్తే అల్లాహ్ నన్ను ప్రేమిస్తాడో మరియు ప్రజలు నన్ను ప్రేమిస్తారో నాకు తెలియజేయండి.' అప్పుడు ఆయన ఇలా అన్నారు: "ఈ
లోకం (దునియా) పట్ల వైరాగ్యం వహించు, అల్లాహ్ నిన్ను ప్రేమిస్తాడు. ప్రజల వద్ద ఉన్న వాటి పట్ల వైరాగ్యం వహించు, ప్రజలు నిన్ను ప్రేమిస్తారు." [హసన్ హదీథు అని ఇమాం నవవీ (ర.హ) తెలిపినారు] [ఇబ్న్ మాజహ్ మరియు ఇతరులు మంచి సనదులతో నమోదు చేసినారు:]

ఒక వ్యక్తి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను, తాను ఏ పని చేస్తే అల్లాహ్ మరియు ప్రజలు తనను ప్రేమిస్తారో తెలియజేయమని అడిగాడు. అప్పుడు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అతనితో ఇలా అన్నారు: “నీవు ఈ లోకంలోని మంచిగా కనిపించే వాటిని మరియు పరలోకంలో నీకు ప్రయోజనం లేని వాటిని విడిచిపెడితే, మరియు నీ ధర్మానికి హాని కలిగించే వాటిని విడిచిపెడితే అల్లాహ్ నిన్ను ప్రేమిస్తాడు. అలాగే, ప్రజల చేతుల్లో ఉన్న ఈ లోకపు వస్తువుల పట్ల వైరాగ్యం వహిస్తే ప్రజలు నిన్ను ప్రేమిస్తారు. ఎందుకంటే వారు సహజంగానే వాటిని ప్రేమిస్తారు, మరియు వాటిని వారి నుండి కోరుకునే వారిని ద్వేషిస్తారు, వాటిని వారి కోసం విడిచిపెట్టిన వారిని ప్రేమిస్తారు.”

https://www.sunnah.global/hadeeth/te/show/4307